విశాలాంధ్ర కృష్ణా జిల్లా

బాలికలకు మందుల పంపిణీ

విశాలాంధ్ర-మచిలీపట్నం : నులిపురుగులతో పిల్లలు అనారోగ్యం పాలవుతారని, ప్రతి పిల్లవాడు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ సూచించారు. జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం స్థానిక లేడీ యాంప్తిల్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, కృష్ణాజిల్లాలో యుక్త వయసులోని బాలికల్లో 61 శాతం రక్తహీనత ఉందని, డి వార్మింగ్ జరగకపోవడంతో నులి పురుగులు వల్ల శరీరం ఎదుగుదల క్రమేపి ఆగిపోతుందని, పోషకాహార లోపం, రక్తహీనతలతో నీరసించి పోతారని, చదువుపై శ్రద్ధ చూపలేరని, ఏకాగ్రత లోపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ జి. గీతాబాయి, డిఇఓ తాహెరా సుల్తానా, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా కో- ఆర్డినేటర్ డాక్టర్ రత్నగిరి,13వ డివిజన్ కార్పొరేటర్ గాజుల శ్రీదేవి భగవాన్, లేడీ యాంప్తిల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. మిటల్డా రాణి, డివైఈవో సుబ్బారావు , మండల విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణకు మందులు పంపిణీ

విశాలాంధ్ర-పెదపారుపూడి : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని యలమర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఎనిమిది పాఠశాలలలో, 9 అంగనవాడి కేంద్రాలలో 640 విద్యార్థులకు గాను 545 మందికి 84% నులిపురుగుల నివారణకు ఆల్బెండ జోల్ మందులు పంపిణీ చేసినట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కె. శ్రీనివాస్ డాక్టర్ జి. రాజేంద్రప్రసాద్ లు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావెళ్ల వరుణ కుమార్, హెల్త్ సూపర్వైజర్ ఎం. సాయి కళ్యాణ్ జి. విజయ్, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణతో ఆరోగ్య పరిరక్షణ

విశాలాంధ్ర-పమిడిముక్కల : విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసమే ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నులి పురుగులు నివారణ కోసం ఉచితం గా మాత్రలు పంపిణీ చేస్తోందని వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అఖిల పేర్కొన్నారు.మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె జీసస్ ఉన్నత పాఠశాల లో మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తి గత శుభ్రత పాటించాలని జంక్ ఫుడ్ కి దూరంగా ఉండాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ఆరునెలల కొకసారి నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎమ్ డి.వి లక్ష్మి ఆశవర్కర్ ఎ.వి.రమణ. సూపర్వైజర్ ఇ.వెంకట్రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

104 సంచార వైద్యశాల ద్వారా 40 మందికి పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కూచిపూడి డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్.క్లినిక్ (సబ్ సెంటర్) లో మంగళవారం 104 సంచార వైద్యశాల సిబ్బందినిర్వహించిన శిబిరంలో 40 మందికివైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆ వైద్యాధికారిణి డాక్టర్ జన్ను అనిత సాంకేతిక సిబ్బంది ద్వారా షుగర్, బీపీ తదితర పరీక్షలు నిర్వహించి సంబంధిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఆరోగ్య కార్యకర్త కే రామాంజనేయులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ కైలా కోమలి, సి హెచ్ ఓ (కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్) కళ్ళేపల్లి దివ్య, ఆశా వర్కర్లు విజయలక్ష్మి, జశాంక, పద్మకుమారి, శ్యామల పాల్గొన్నారు.

7,879 మందికి నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని 16 సచివాలయాలలో గల కళాశాలలు, హై స్కూల్స్, ఎంపీ ఎలిమెంటరీ, ఎంపీ యూపీ, అంగన్వాడీ లలో గల7,879 మంది 2నుంచి 19 సంవత్సరాల లోపు విద్యార్థులకు నులి పురుగుల నివారణ కోసం మంగళవారం ఆల్బెండెజోల్-400 ఎంజి బిళ్ళలను పంపిణీ చేశారు. మొవ్వ పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ ఎం వేద రాజ్ కూచిపూడిలోని శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్.హై స్కూల్ లో 206 విద్యార్థులకు ఆ బిళ్ళలు వేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మికుమారి, సి హెచ్ ఓ డి శంకరరావు, ఆరోగ్య కార్యకర్త కె రామాంజనేయులు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు. నిడుమోలు పిహెచ్సి పరిధిలోని సచివాలయాలలో వైద్యాధికారులు డాక్టర్ సిహెచ్ సోమరాజు, డాక్టర్ ఏ సాయికిరణ్.లు పాఠశాలలో నులిపురుగు నివారణ మందులను పంపిణీ చేశారు.

22న నాగాయలంకలో ఉగాది పురస్కారాలు, సాంస్కృతిక సంబరాలు

విశాలాంధ్ర-నాగాయలంక: ఈ నెల 22 న అభ్యుదయ వేదిక (సాహిత్య, సాంస్కృతిక, కళా,సేవా సంస్థ) ఆధ్వర్యంలో శోభకృత్ నామ (2023) సంవత్సర ఉగాది పురస్కారాలు, సాంస్కృతిక సంబరాలు జరుగుతాయని ఆ సంస్థ కార్యదర్శి వర్రే రాంబాబు మంళవారం తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సాయంత్రం ఆరు గంటలకు పంచాంగ శ్రవణంతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు పురస్కారాలు ఇవ్వటం జరుగుతుందని ఆయన చెప్పారు, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరవుతారని వర్రే వెల్లడించారు. ఈ కార్యాక్రమంలో భాగంగా పేదకు వస్త్రదానంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని ఆయన అన్నారు. యావన్మంది ప్రజలు హాజరై ఈ సభను జయప్రదం చేయాలని రాంబాబు విజ్ఞప్తి చేసారు.

ధాన్యం సేరకణలో సమస్యలు పరిష్కరించాలని మంత్రికి రైతు సంఘం లేఖ

విశాలాంధ్ర-విజయవాడ : కృష్ణాజిల్లాలో ధాన్యం సేకరణలో ఏర్పడిన సమస్యలను పరిష్కారించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ.ప్రసాద్ పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరు వెంకట నాగేశ్వరరావుకు మంగళవారం లేఖ రాశారు. జిల్లాలో ఫిబ్రవరి 9 నుంచి ఆఫ్‌లైన్ ద్వారా ఆర్‌బీకేలు రైతుల నుంచి ధాన్యం సేకరించాయి. సుమారు 70వేల మెట్రిక్‌టన్నుల ధాన్యం జిల్లా వ్యాప్తంగా సేకరించబడింది. ప్రస్తుతం జిల్లాలో 94వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు సివిల్ సప్లయ్స్ అధికారులు ఉత్తర్వులిచ్చారు. ఆఫ్‌లైన్‌లో సేకరించిన ధాన్యానికి సంబంధించి నమోదు చేయకుండా నిలిపివేశారు. ఇప్పటికీ నెల రోజులు దాటుతున్నా ధాన్యం అమ్ముకున్న రైతులు నమోదు జరగకపోవటంతో పైకం ఆలస్యమం అవుతుందని వారు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో చివరి సాగు కావటంతో ఆలస్యంగా నాట్లు వేశారు. ఇప్పటి వరకు ధాన్యం నూర్చి అమ్ముకునే అవకాశం ఉండదు. జరుగుతున్న ఆలస్యాన్ని దృష్టిలో పెట్టుకుని రైతుల శ్రేయస్సు దృష్ట్యా ఫిబ్రవరి 9 నుంచి ఇప్పట వరకు ఆర్డర్‌లేదనే పేరుతో ఆప్‌లైన్‌లో సేకరించి మిల్లులకు పంపిన తర్వాత కూడా నమోదుకాని పేర్లను తక్షణం నమోదు చేయించాలి. ఈ విషయంలో మంత్రి జోక్యం చేసుకుని రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు సహృదయంతో కృషి చేయాలని కోరారు.

అంబేద్కర్ 'స్మృతివనం' వేగవంతం

నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ శాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మీ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేయ తలపెట్టిన అంబేద్కర్ స్మృతివనం, అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం పనులు విజయవాడ స్వరాజ్య మైదానంలో వేగవంతంగా జరుగుతున్నాయని మున్సిపల్ శాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ పనులను రాష్ట్ర మున్సిపల్ శాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్మృతివనం పనులపై స్థానిక నగర మున్సిపల్ కమిషనర్ క్యాంప్ ఆఫీసులో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ 125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహం నిర్మాణ పనులు వేగవంతం చేయటంతో పాటు అంబేద్కర్ స్మృతివనం పనులు నాణ్యతపై సీఎం జగన్ ఆదేశాల మేరకు పరిశీలించినట్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలపై కాంట్రాక్టర్లుతకు సూచనలు చేయటం జరిగిందన్నారు. విగ్రహం విడిభాగాలు రావడానికి కొంత సమయం పడుతుందని ఒక ప్రొఫెసర్ పర్యవేక్షణలో ప్రతీ చిన్న పని జాగ్రత్తగా క్వాలిటీతో జూలై నాటికి విగ్రహం పూర్తి అవుతుందని తెలిపారు. కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి సమయం పడుతుందని, ఒక రెస్టారెంట్, ఒక ఫాస్టుఫుడ్ సెంటర్, ఒక థియేటర్, ఎగ్జిబిషన్ సెంటర్, మ్యూజికల్ ఫౌంటెయిన్ కూడా వస్తుందని తెలిపారు. ప్రత్యేక ఎస్టేట్ ఆఫీసర్ ఉండి ఒక ప్రత్యేక పరిపాలనా ఆఫీసు ఏర్పాటుతో బందర్ రోడ్ ఫుట్‌పాత్ 4 కిలోమీటర్లు రెండు వైపులా అభివృద్ధి చేస్తున్నామని, ఇండియా గేట్ లాంటి నిర్మాణం బందర్ రోడ్డులో చేయాలని ప్లానింగ్ చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఏపీఐఐసీ అధికారులు, కేపీసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో చల్లపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం రైతులు ధర్నా నిర్వహించారు. చల్లపల్లిలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నుండి రైతులు పెద్ద సంఖ్యలో పాదయాత్రగా బయలుదేరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆఫ్‌లైన్‌లో తొలిన ధాన్యానికి నిధులు వెంటనే చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాధ్ బెనర్జీ మాట్లాడుతూ చల్లపల్లి మండల పరిధిలో సుమారు 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల వద్ద మిగిలిపోయి ఉందని తెలిపారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆఫ్‌లైన్ పద్ధతిలో సుమారు 3 వేల మెట్రిట్లను ధాన్యం ఫిబ్రవరి నెలలో మిల్లర్లకు తోలి ఆర్.బి.కె సెంటర్లలో బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వాటికి వెంటనే బిల్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ వచ్చే వరకు తమ నిరసనను విరమించమని హెచ్చరించారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ గోపాలకృష్ణకు వినతి పత్రం సమర్పించారు. తహసీల్దార్ వెంటనే స్పందించి సివిల్ సప్లైస్ ఎండితో ఫోన్‌లో మాట్లాడి రైతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. సివిల్ సప్లయిస్ ఎండి రైతులతో మాట్లాడాలని రైతులు కోరగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్రనాధ్ బెనర్జీతో మాట్లాడారు. నాలుగు రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతామని సివిల్ సప్లైస్ ఎండి హామీ ఇవ్వడంతో రైతులు తమ ఆందోళన విరమించారు. నాలుగు రోజుల్లో సమస్య పరిరష్కారం కాకపోతే తమ ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అవనిగడ్డ నియోజకవర్గ కార్యదర్శి అట్లూరి వెంకటేశ్వరరావు, రైతు నాయకులు గుత్తికొండ రామారావు, హనుమానుల సాయి రత్నబాబు, గుత్తికొండ ప్రసాద్, పరిసే మౌళి, దాసరి అలి బాబు, మట్టా కోటేశ్వరరావు, వీర్ల శ్రీనివాసరావు, దాసరి సతీష్, దాసరి విఠల్, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రూ.30కోట్లతో అన్నదాన భవనం

దుర్గగుడిలో రూ.27 కోట్లతో ప్రసాదం పోటుకు నిర్ణయం : ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో భ్రమరాంబ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రూ.70కోట్లతో దుర్గగుడి అన్నదాన భవనం నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయించామని దుర్గగుడి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో భ్రమరాంబ అన్నారు. మంగళవారం ఇంద్రకీలాద్రి పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అమ్మవారి ఆలయానికి సంబంధించి నిధులు రాలేదని, జగన్మోహన్‌రెడ్డి పాలనలో దేవస్థానికి ప్రభుత్వ ఖజానా నుంచి రూ.70 కోట్లు నిధులు వచ్చాయన్నారు. ఇందులో రూ.30కోట్ల అన్నదానం భవనం, రూ.27కోట్లతో ప్రసాదం పోటు నిర్మించడానికి ఆమోదం చేశామన్నారు. టెండర్లను కూడా పిలవడం జరిగిందన్నారు. ట్రస్ట్ బోర్డ్ అందరూ తీసుకున్న నిర్ణయానికి ఈవో ఆమోదించారని, దానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శివాలయానికి రూ.5.60కోట్ల వెచ్చించి పునఃనిర్మానం చేస్తున్నామన్నారు. చిన్న చిన్న అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో చేస్తున్నామన్నారు. రూ.13కోట్లు పెట్టి వెలివేటెడ్ క్యూలైన్స్‌ని కూడా ఏర్పాటు చేయనున్నామని దానికి సంబంధించి కూడా ఇప్పటికే టెంటర్లు పిలవడం జరిగిందన్నారు. మాస్టర్ ప్లాన్ లో ఉన్నటువంటి అంశాలని పరిగణలోకి తీసుకుని ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై పరిశీలించి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. తర్వాత వచ్చే అధికారులు కానీ, పాలక మండలి సభ్యులు కానీ మళ్లీ మాస్టర్ ప్లాన్ మార్చకుండా దానిపైన ఒక జీవోని తీసుకువస్తామన్నారు. ఈ సమావేశంలో పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు

భర్త మృతి, భార్య పరిస్థితి విషమం

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నేషనల్ హైవే 214 పై బైకును ఢీ కొట్టిన ట్రావెల్స్ బస్సు ఘటన స్థలం వద్ద వాహనదారుడు చాపరాల వెంకన్నమృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసకుంది. స్థానికులు తెలిపిన వివారల ప్రకారం ముదినేపల్లి మండలం కోడూరు గ్రామానికి చెందిన చాపరాల వెంకన్న దంపతులు మంగళవారం తెల్లవారుజామున గుడివాడ నుండి వారి బైకు వెళ్ళాడం జరిగిందన్నారు. గుడివాడ రూరల్ మండలం మల్లాయపాలెం వద్ద ముదినేపల్లి నుండి గుడివాడ వైపు వస్తున్న దాసరి ట్రావెల్స్, బస్సు నెంబర్ 2255 మితిమీరిన వేగంతో వస్తూ బైకును ఢీనట్లు స్థానికులు తెలిపారు. బైకుపై వెళ్ళుతున్న చాపరాల వెంకన్న అక్కడికక్కడే మృతి చెందాడు. అతని భార్య అపస్మార్క స్థితిలో కొనఊపిరితో కొట్టుమిట్టాడుతోంది స్థానికుల సమాచారం. 108 వాహనం ద్వారా కోన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఆమెను మెరుగైన వైద్యం కోసం గుడివాడ గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకు వెళ్ళటం జరిగిందన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టాటా ఏసీ బోల్తా-8 మందికి స్వల్పగాయాలు

విశాలాంధ్ర-కూచిపూడి : పమిడిముక్కల మండలం మేదూరు నుంచి చల్లపల్లి మండలం రామానగరానికి ప్రయాణికులతో వెళ్తున్న టాటా ఏస్ మొవ్వలోని విద్యుత్ సబ్‌స్టేషన్ దాటిన తర్వాత వంట బోదెలోకి బోల్తా కొట్టిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. సేకరించిన వివరాలు ప్రకారం రామానగరంకు చెందిన కుటుంబ సభ్యులు మేదూరు గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమానికి టాటా ఏస్ లో హాజరై తిరిగి ఇంటికి వెళుతున్నారు. ఈ దశలో మొవ్వ దగ్గరికి రాగానే ఆటో ఇంజన్లతో నుంచి పొగలు రావడంతో భయపడిన టాటా ఏస్ డ్రైవర్ వాహనాన్నిరోడ్డు కిందకి దించేందుకు చేసిన ప్రయత్నంలో టాటా ఏస్ బోల్తా పడింది. దీనిలో నున్న కుటుంబసభ్యులలో ఎనిమిదికి గాయాలైనాయి. వారిని వెంటనే మొవ్వ ప్రభుత్వాసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం వారిస్వగ్రామానికి తరలి వెళ్లారు.

పోలీస్‌స్టేషన్‌కి ఇంటర్ ప్రశ్నాపత్రాలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి రెండవ జరిగే ఇంటర్మీడియట్ మొదటి, సంవత్సరం పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను కూచిపూడి పోలీస్‌స్టేషన్లో భద్రపరిచినట్లు ఎస్సై డి. సందీప్ తెలిపారు. ఆ పరీక్షలకు సంబంధించిన సెట్1,2,3 ప్రశ్నా పత్రాలు సోమవారం రాత్రి వరకు రెండు రోజుల నుంచి వచ్చాయని వాటిని ఆ కళాశాల డిపార్ట్మెంటల్ ఆఫీసర్ హిరణ్మయి, ముఖ్య పర్యవేక్షకులు కిరణ్ కుమార్ ఇలా పర్యవేక్షణలో భద్ర పరిచామని వివరించారు. బుధవారం ఉదయం పూట ఏ రోజు పేపర్ పార్సిల్ ఆ రోజు వారి ఆధ్వర్యంలో కళాశాలకు పంపిణీ చేస్తామని, కాలేజీ వద్ద తమ సిబ్బంది ఏర్పాటు చేశామని వివరించారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీపీ

విశాలాంధ్ర-చల్లపల్లి : విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించి మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక స్పష్టంచేశారు. మంగళవారం స్థానిక గ్రంధాలయం పక్కన ఉన్న ఎంపీపీ(జెబీ) పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, వంటగది చూసి మధ్యాహ్న భోజనాన్ని రుచిచూశారు. విద్యార్థులతో మాట్లాడి వారి పఠనాసక్తి పరిశీలించారు.

గరికిపాటి సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివంగత గరికిపాటి శ్రీనివాసరావు సర్పంచ్ గా అందించిన సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. మండల పరిధిలోని వేకనూరు దివంగత మాజీ సర్పంచ్ కీర్తి శేషులు గరికిపాటి శ్రీనివాసరావు 14 వ వర్ధంతి ని పురస్కరించుకుని మంగళవారం వేకనూరు వంతెన సెంటర్ లో గల శ్రీనవాసుని విగ్రహానికి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు మాట్లాడుతూ సర్పంచ్ గా శ్రీనివాసరావు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని, ఇంటింటికి కుళాయి, గ్రామ పరిశుభ్రత వంటివి అభివృద్ధి పనులు చేసి, గ్రామ అభివృద్ధికి వెన్నుముఖగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా తలశిల స్వర్ణలత, గ్రామ ఉపసర్పంచ్ తుంగల మురళీకృష్ణ, మాజీ ఎం.పి.టి.సి కోడూరు కృష్ణ కిషోర్ (చంటి) మాదివాడ నిరంజనరావు, మాదివాడ అర్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత నియంత్రణ

విశాలాంధ్ర-తిరువూరు: నులిపురుగులు నిర్మూలనతో కిషోర బాల బాలికల్లో రక్తహీనతను నియంత్రించవచ్చునని తిరువూరు అర్బన్ ప్రైమరీ హెల్త్ క్లినిక్ వైద్యాధికారిణి డాక్టర్ ఎం కృపారాణి అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాలలో 1 నుంచి 19 సంవత్సరాల లోపు విద్యార్థులకు మంగళవారం డీ వార్మింగ్ టేబులెట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని 10 సచివాలయాల పరిధిలో 13,324 మంది బాలబాలికలకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ లక్ష్యం కాగా, 12,560 మందికి టాబ్లెట్స్ అందజేసినట్లు వైద్యాధికారి తెలిపారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం, భోజనానికి ముందు తర్వాత, మల మూత్ర విసర్జన అనంతరం కూడా కాళ్ళు చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. హెల్త్ సూపర్ వైజర్ కే రవి, హెల్త్ విజిటర్ పద్మావతి పర్యవేక్షణలో ఆయా సచివాలయాల హెల్త్ సెక్రటరీలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు నిలిచిన పాలు

అధికారుల పరిశీలనలో వెల్లడి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: స్త్రీ, శిశుసంరక్షణశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారంలో భాగంగా అందించాల్సిన పాలు పంపిణీ నిలిచిపోయింది. ఈ విషయం జిల్లా అధికారుల ఆకస్మిక తనిఖీల్లో వెలుగు చూసింది. డీఆర్డీయే ప్రాజక్టు డైరక్టర్ శ్రీనివాసరావు మంగళవారం విస్సన్నపేట వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయానికి చేరుకుని, వెలుగు, స్త్రీశక్తి రుణాల పంపిణీపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా విస్సన్నపేట ఇందిరానగర్, బీసీ కాలనీలకు చెందిన అంగన్‌వాడీ కేంద్రం, ఇక్కడే కొనసాగుతున్న మోడల్ పాఠశాలలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గత కొద్దికాలంగా లబ్దిదారులకు పంపిణీ చేయాల్సిన పాలు సరఫరా నిలిచిపోయిన విషయాన్ని గుర్తించారు. ఇది అధికారుల తప్పిదంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని పలుచోట్ల అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు భవనాలు లేకపోవటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఐసీడీఎస్ సిబ్బంది ఆయన దృష్టికి తేగా, జిల్లా కలెక్టర్‌తో సంప్రదించి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఐకేపీ ఏపీఎం జమలయ్య పాల్గొన్నారు. ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ రాజీవ్‌కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు.

NOTICE

In the Hon'ble Court of the XII Addl. District judge at Vijayawada
M.V.O.P No: 365/2021
Between:-
Kothuru Williams....Petitioner
And
Chulakannti Raju & others ....Respondents
To,
R2, Prathipati Sweta Sujitha, W/o SrinivasaRao, Door no: 15-282, Narayanapuram Colony, Poranki, Penamaluru Mandal, Krishna District.
The petitioner filed the above Petition against you and others for compensation for the injuries sustained by him in a Motor Vehicle Accident and the said petition was posted to 27-03-2023 for your appearance. You have to attend at 10-30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte
(By Order of the Court)
Ch.Ajay Kumar,
Advocate
Suryaraopet,Vijayawada-2.
Vijayawada,
Dt. 09-03-2023.

తండ్రిని కోల్పోయిన చిన్నారులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి లయన్స్ క్లబ్ చేపట్టిన సేవలు స్ఫూర్తిదాయకమని జిల్లా గవర్నర్ దామర్ల శ్రీశాంతి ప్రశంసించారు. మంగళవారం గవర్నర్ అఫీషియల్ విజిట్ సందర్భంగా స్థానిక గీతామందిరంలో జరిగిన సభలో శ్రీశాంతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన చిన్నారులకు క్లబ్ కోశాధికారి, చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని నాని ఆధ్వర్యంలో రూ.25వేల సాయాన్ని గవర్నర్ చేతులమీదుగా అందచేశారు. నాని రూ.10వేలు, క్లబ్ మిత్రులు రూ.10 వేలు, గవర్నర్ సైతం తనవంతుగా రూ.5 వేలు సాయమందించారు. క్లబ్ సభ్యుడు ఎంవి.కృష్ణారావు సహకారంతో బస్టాండ్ సెంటర్లో సిమెంటు బల్లను ఏర్పాటుచేశారు. కళాకారులను ప్రోత్సహించే క్రమంలో ప్రముఖ రంగస్థల కళాకారులు బోలెం రామారావు, అంతర్జాతీయ డప్పు కళాకారుడు చాట్రగడ్డ శ్రీనివాసుడు, ప్రజా కళాకారుడు నందేటి శ్రీనివాస్‌ను గవర్నర్ చేతులమీదుగా క్లబ్ ప్రతినిధులు సత్కరించారు.

సాగర్ జలాలు విడుదల చేయాలి

ఏపీ రైతుసంఘం డిమాండ్

విశాలాంధ్ర-ఎ. కొండూరు : అరుకాలం కష్ట పడి పండించిన పంటలు చివరి దశలో నీరందక ఎండిపోతుంటే దిక్కుతోచని పరిస్థితిలో రైతాంగం ఉందని, సాగర్‌నీళ్ల రాకపోతాయా పంట లను కాపాడుకోకపోతామా అని కోటి ఆశలతో ఎదు రుచూస్తున్న రైతులకు నీళ్లు అందించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, ఇప్పటికైనా సాగర్ జలాలు విడుదలచేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నేత దాడి ఆదినారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం రైతుసంఘం, సీపీఐ ఆధ్వర్యంలో వెల్వడం, జమలాపురం మేజర్ కాలువలు పరిశీలించి అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాలు సకాలంలో పడినా నీళ్లు నిలువరించటంలో అధికారుల అలసత్వం ఉందని నీరు అధికంగా ఉన్నప్పుడు చెరువులకు నింపితే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదని ఆయన అన్నారు.

సీపీఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్ మాట్లాడుతూ రైతాంగం నష్టపోవటానికి అధికారులు, ప్రజాప్రతినిధులే కారణమని వారి చేతగానితనానికి ఈరోజు రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి కల్పించారాని దుయ్య బట్టారు. వేలాది ఎకరాలలో మిర్చి, వరి, బొప్పాయి, వేరుశనగ, మొక్కజొన్న, టమాట, పొగాకు, ప్రొద్దుతిరుగుడు పంటలను భూములు కౌలుకు తీసుకొని వేలాది రూపాయలు ఖర్చు చేసిసాగుచేస్తే చివరి దశలో సకాలంలో నీరందక ఎండిపోతున్నాయని, మామిడి పంట నల్లగా మంగుతో నీరులేక పిందకట్టులోనే రాలిపోతున్నాయని ఆయన తెలిపారు. మైలవరం మెయిన్ బ్రాంచికి 1500 క్యూసెక్కుల నీరు రావాల్సి ఉండగా ఒక్క సుక్క నీరు రావటం లేదంటే అధికారులు ప్రజాప్రతినిధులు ఏంచేస్తున్నారని రైతాంగాన్ని కాపాడలేకపోతే మీ ఉద్యోగాలకు పదవులకు రాజీనామా చేయండని డేవిడ్ డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన మైలవరం, తిరువూరు, ఏలూరు జిల్లా, నూజివీడు ముగ్గురు ఎమ్మెల్యే రైతులను ఆదుకోవటంలో పూర్తిగా విఫలం చెందారని వెంటనే ఎన్ఎస్ పీ అధికారులు సాగునీరందించి రైతులను ఆదుకోవాలని డేవిడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎస్ కె కరీముల్లా, పంబి మోహనరావు, రైతులు భూక్యా తిరపతిరావు, ముచ్చింతల వెంకటేశ్వరరావు, లకావత్ తాడరియా, బి కేసియా, బి దుర్గమ్మ, లేహోరి సీత, బాణావతు రాముడు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

రాష్ట్రంలో వేడెక్కుతున్న రాజకీయం

– ఉధృతం అవుతున్న పొలిటికల్ 'పవనాలు'

విశాలాంధ్ర-విజయవాడ/ మచిలీపట్నం : రాష్ట్రంలో ఈ ఏడాది వేసవితో పాటే ఎన్నికల వేడి ప్రారంభమయినట్లు కనిపిస్తుంది. సీట్లు లేకపోయినా మూడో పెద్ద రాజకీయ పార్టీగా ఉన్న జనసేన మనుగడ సాగిస్తుంది. సనసేన 10వ ఆవిర్భావం సందర్భంగా మంగళవారం జరుగుతున్న పరిణామాలు గమనిస్తే రాజకీయ పవనాలు బలంగానే వీస్తున్నట్లు అనిస్తుంది. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఎన్నికల ప్రచారం కోసం ప్రత్యేకంగా తయారు చేయించుకున్న వాహనం 'వారాహి'లో తొలిసారిగా పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనటం కోసం ప్రయాణిస్తున్నారు. రాష్ట్ర రాజకీయ కేంద్రమైన ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరం నుంచి మచిలీపట్నానికి అశేష జనవాహిని మధ్య, ప్రజల హర్షధ్వానాలతో ఈ యాత్ర ప్రారంభమైయింది. బెంజ్‌సర్కిల్ నుంచి వారాహి పైక నిలబడి ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అభివాదం తెలుపుతూ బందరు చేరుకున్నారు. తనపై అభిమానులు చూపిస్తున్న ఆదరణకు పవన్ ధన్యవాదాలు తెలిపారు. మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన పార్టీ శ్రేణులతో కిక్కిరిపోయింది. ముందుగా ప్రకటించిన సమయం కంటే దాదాపు నాలుగు గంటలు ఆలస్యంగా సభావేదికకు పవన్ కళ్యాణ్ చేరుకున్నారు. దారిపొడవుతూ బనాసంచా కాల్చుతూ, తీన్‌మార్ వాయిద్యాలు, నృత్యాలతో అభిమానులు కేరింతలు కొట్టారు. రాత్రి తొమ్మిది గంటల సమయానికి పామర్రు చేరుకున్న పవన్‌కళ్యాన్ అక్కడ వారాహి వాహనం దిగి కారులో బందరు బయలుదేరారు.

అట్టహాసంగా జనసేన పదవ ఆవిర్భావ దినోత్సవం:

ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జనసేన పదవ ఆవిర్భావ దినోత్సవం మచిలీపట్నం మండల పరిధి సుల్తానగరం గ్రామంలో సుమ కన్వెన్షన్ హాల్ పక్కన సభ ప్రాంగణం జనసేన అభిమానులతో కొలాహలంగా మారింది. జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి వారాహి వాహనంపై మచిలీపట్నం ఏర్పాటుచేసిన సభా ప్రాంగణానికి రావడానికి అనుకున్న సమయానికి రాలేక ఆలస్యం అయినప్పటికీ మక్కొవాని దీక్షతో జన సైనికులు, వీర మహిళలు పార్టీ అధ్యక్షులు రాక కోసం ఎదురు చూశారు. రాష్ట్రం మొత్తం మీద ఎక్కడక్కడ నుంచో జనసేన నాయకులు రాగా, మచిలీపట్నం గుడివాడ, అవనిగడ్డ నియోజవర్గాల నుండి భారీ స్థాయిలోనే సభకు వచ్చినట్లు తెలుస్తుంది.

యువత హల్‌చల్‌తో ప్రజలకు ఇక్కట్లు:

సభకు వెళ్లే క్రమంలో మచిలీపట్నంలోని యువత ఒక బండ్లను సైలెన్సర్లను తప్పించి రోడ్లపై హల్చల్ చేశారు. దీంతో ప్రయాణికులను ఇబ్బందులకు గురైయ్యారు. పెడన ప్రాంతంలోజనసైనికుల కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఐస్ క్రీం బండిని ఢీ కొన్న ఘటనలో గాయాలపాలైన నిర్వాహకుడ్ని హుటాహుటిన మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జనసేనపార్టీ ఆవిర్భావ సభ కవరేజీ నిమిత్తం మీడియాకు పాస్‌లు జారీ చేశారు. వీటిని స్థానిక మీడియా వారికి పాస్‌లు ఇవ్వడంలో విఫలం అయ్యారు. పాస్‌లు ఉన్న వారు కూడా లోనికి వెళ్లడానికి పాత్రికేయులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. ప్రాంగణము బయటే అంచనాలకు మించి జన సంద్రం సమూహం గా ఉండడం వల్ల మీడియా వారికి లోపలకు వెళ్ళడానికి తొక్కిసలాట జరిగింది. దీనికి తోడు నిర్వహణా లోపం కూడా ప్రస్ఫుటంగా కనిపించింది. మీడియా, వీఐపీ గేట్‌ల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయడంలో పోలీస్ శాఖ పూర్తిగా విఫలం అయ్యింది. కొందరు అగంతకులు వారి చేతి వాటం ప్రదర్శించడం వల్ల మీడియాతో పాటు సభకు హాజరైన జన సమూహంలో కొంత మంది పర్సులు కోల్పోయి లబోదిబోమంటూ గగ్గోలు పెట్టారు. బందరు నియోజక వర్గ ఇంఛార్జి బండి రామ కృష్ణ, జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామ కృష్ణ, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, గడ్డం రాజు, వంపుగడపల చౌదరి తదితరులు సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన జన సైనికులకు, ఆహార ఏర్పాట్లు, మజ్జిగ పంపిణీ చేశారు.

సాగు, తాగునీరు లేక ప్రజల విలవిల

సీఎంకి వినతిపత్రం సమర్పించేందుకు అనుమతి కోసం కలెక్టర్‌కు సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు విజ్ఞప్తి

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: సాగు, తాగునీరు లేక వ్యవసాయ పరంగా ఆరోగ్యపరంగా తీవ్రంగా నష్టపోతూ విలవిల్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా ప్రజలకు ఈనెల 18వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరువూరు వస్తున్నారని తెలిసి ఆ ప్రాంత ప్రజలతో పాటు జిల్లా ప్రజలంతా తమ గోడును ఆయనతో చెప్పుకోవచ్చు అనే ఆశతో ఉన్నారని, అలాగే జిల్లా సీపీఐ బృందం ముఖ్యమంత్రిని కలిసి ప్రధానమైన ప్రజా సమస్యలను వినతిపత్రం రూపంలో సమర్పించుకునేందుకు జిల్లా కలెక్టర్ ను అనుమతి కోరుతూ మంగళవారం ఒక లేఖను పంపడం జరిగిందని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అనాదిగా మెట్ట ప్రాంతమైన కృష్ణా జిల్లాలోని పశ్చిమ భాగం అంతా కలిపి ఎన్టీఆర్ జిల్లాగా రూపొందించడం జరిగింది.

సాగునీరు, తాగునీరు లేక ఒక పక్క వ్యవసాయం మరోపక్క ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, సాగర్ కాలవలు ఉన్నాయిగాని నీళ్లు మాత్రం రావని, ప్రకృతి కరుణించి సకాలంలో వర్షాలు పడి ఎలాంటి విపత్తులు సంభవించకుండా ఉంటేనే కొంతమేర ఈ జిల్లా ప్రజలకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. చెరువులు, రిజర్వాయర్లు నిండక భూగర్భ జలాలు అడుగంటి బోర్లు, బావులు ఫ్లోరైడ్ మయమై కిడ్నీ వ్యాధులు, ఎముకలు వంకర్లు వచ్చి బలహీన పడటం, క్యాన్సర్ తదితర దీర్ఘ వ్యాధులకు గురై ప్రజలు మృత్యువాత పడుతున్నారని, గిరిజన ఏరియా అయినా ఏ కొండూరు మండలంలో 200 మందికి పైగా కిడ్నీ వ్యాధితో మరణించడం, ఇంకా అనేకమంది మంచాలలోనే చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మెట్ట ప్రాంతమైన ఎన్టీఆర్ జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న చింతలపూడి ఎత్తిపోతల పథకం నిధుల లేమితో కూనారిల్లుతొందని తెలిపారు.

తక్షణమే తగిన నిధులు కేటాయించి ఆ పథకాన్ని పూర్తి చేయాలని వేదాద్రి ఎత్తిపోతల పథకం, పోలంపల్లి నీటిపారుదల ప్రాజెక్ట్, కృష్ణా నది తీరాన మూతపడ్డ వ్యవసాయ పంపు సెట్లకు తగిన నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులను పూర్తిచేయాలని కోరారు. మామిడి పండే ప్రాంతాలైన మైలవరం, తిరువూరు పరిధిలో మామిడి పరిశ్రమను, జి కొండూరు, ఇబ్రహీంపట్నం ప్రాంతాలలో టమాట పరిశ్రమను, నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాలలో సుబాబుల్ పంటలకు ప్రసిద్ధమని అందువలన ఆ ప్రాంతంలో పేపర్ పరిశ్రమను తక్షణమే ప్రభుత్వమే ఏర్పాటు చేసి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడుటకు గల ఆవశ్యకతను ముఖ్యమంత్రికి వినతిపత్రం ద్వారా తెలియజేస్తామని తెలిపారు.

ఫ్లోరైడ్ నీటితో కిడ్నీ వ్యాధులకు గురవుతున్న ఏ. కొండూరు, తిరువూరు ప్రాంతాలకు శాశ్వత పైప్‌లైన్ నిర్మాణం ద్వారా కృష్ణానది నుండి త్రాగునీరు సరఫరా చేయాలని, కిడ్నీ వ్యాధుల తీవ్రత ను గమనించి జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు ఇటీవల తండాలలో వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేసి కృష్ణ వాటర్‌ను సరఫరా చేయటం అభినందనీయమని కోటేశ్వరరావు అన్నారు.

ఇబ్రహీంపట్నంలో ఉన్న థర్మల్ ప్రాజెక్టు నుండి వెలువడే బూడిద, రసాయనాల వల్ల చెరువుల కాలుష్యమై చుట్టూ 10 నుండి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్షలాదిమంది ప్రజలు తీవ్రమైన రోగాలకు గురై మరణిస్తున్నారని వివరించారు. ఈ కాలుష్య నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలని, ఏ. కొండూరు కిడ్నీ వ్యాధుల నివారణకు ప్రత్యేకమైన హాస్పిటల్‌ను, ఇబ్రహీంపట్నంలో వీటీపీఎస్ పొల్యూషన్ బాధితులకు వైద్యం కొరకు మరో హాస్పిటల్ ను నిర్మించవలసిన అవసరం ఉందని సూచించారు. ఎన్టీఆర్ జిల్లాలో దశాబ్దాల తరబడి పేదల సాగులో ఉన్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని, జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న 1,80,000 రూపాయలకు బదులు 5 లక్షల రూపాయలు కేటాయించాలని, టిట్కో ఇళ్లను కనీస మౌలిక సౌకర్యాలతో పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పజెప్పాలని, పై ప్రధాన మైన ప్రజా సమస్యలను ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించేందుకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అనుమతి ఇస్తారని ఆశిస్తున్నామని కోటేశ్వరరావు లేఖలో పేర్కొన్నారు.

సీఎం పర్యటన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-తిరువూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 18న తిరువూరు విచ్చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరువూరు వస్తున్న సందర్భంగా ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమానికి విచ్చేసే విద్యార్థులకు అన్ని విద్యాసంస్థల నుంచి రవాణా సదుపాయం కల్పించాలని, సభా ప్రాంగణంలో విద్యా దీవెన నిధులను బటన్ నొక్కి విడుదల చేసే కార్యక్రమాన్ని సమీక్షించడానికి ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు విద్యార్థులను సీఎం కార్యక్రమానికి తీసుకొచ్చే బాధ్యత చేపట్టాలని కోరారు. సభా ప్రాంగణంలో తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. నూజివీడు, మైలవరం, తిరువూరు, ఇబ్రహీంపట్నం, నున్న, జి.కొండూరు తదితర ప్రాంతాల నుంచి విద్యార్థులను తిరువూరులో జరిగే కార్యక్రమంలో పాల్గొనే విధంగా విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. విజయవాడ రోడ్డు లోని అయ్యప్ప స్వామి దేవస్థానం సమీపంలో సభ స్థలాన్ని ఎంపిక చేయగా, హెలిపాడ్ ను వాహిని ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎమ్మెల్యే రక్షణ నిధి ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా, తలశిల రఘురాం, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ నూపుర్ అజయ్ కుమార్, డిటిసి సురేంద్ర, సాంఘిక సంక్షేమ శాఖ డిడి విజయభారతి, మెప్మా పీడీ సునీత, డిసీపీ మేరీ ప్రశాంతి, ఆర్డివో ప్రసన్నలక్ష్మి, రెవిన్యూ, రవాణా, విద్యాశాఖ ,పోలీసు అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

గొర్రె పిల్లల పంపిణీ

విశాలాంధ్ర-వీరులపాడు: వైయస్సార్ క్రాంతి పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైయస్సార్ క్రాంతి పథకం అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ కిరణ్ కుమార్ డ్వాక్రా సంఘాలను కోరారు. మంగళవారము వీరులపాడు మండలంలో వివిధ గ్రామాల సంఘాలకు వైయస్సార్ క్రాంతి పథకం కార్యాలయం ద్వారా 25 మంది లబ్ధిదారులకు పొట్టేలు పిల్లల యూనిట్లు పంపిణీ చేశారు. ఒక్కొక్క యూనిట్ ధర 50 వేల రూపాయలు, ఈ లబ్దిదారులకు శ్రీనిధి ఉన్నతి గ్రామ సంఘాల ద్వారా %జ×ఖీ% అప్పు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ న్యూట్రిషన్ జిల్లా యాంకర్ పర్సన్ విక్టర్ ప్రకాష్ , ఏపిఎం సుబ్రమణ్యం, క్లస్టర్ కోఆర్డినేటర్స్, వెలుగు మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

రెండు రోజుల కిందట పురుగుల మందు తాగిన వైనం

చికిత్సపొందుతూ మృతి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఓ వ్యక్తి ఆస్పతిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం విజయవాడ గుణదల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవినగర్‌కు చెందిన కొండేటీ శశి కుమార్(44) సాంబమూర్తిరోడ్డులో కార్‌వాష్ సర్వీసింగ్ చేసేవాడు.కొన్ని వ్యాపారాల్లో ఆర్థిక నష్టాలు రావడంతో అప్పుల బాధ తాళలేక ఈనెల 12వతేదీన బీఆర్‌టీఎస్ రోడ్డు పై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గమంచి వెంటనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. రెండు రోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా క్రికెట్ బెట్టింగ్‌లో కూడా ఆర్థిక నష్టాలు ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

బాలిక అదృశ్యం

విశాలాంధ్ర-వీరులపాడు: అల్లూరు గ్రామానికి చెందిన బాలిక అదృశ్యమైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై సోమేశ్వరరావు కథనం మేరకు అల్లూరు గ్రామానికి చెందిన మైనర్ బాలిక అదే గ్రామానికి చెందిన బంధువుల ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లగా, సోమవారం సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో బంధువులను విచారించగా తమ ఇంటికి రాలేదంటూ బంధువులు తెలపడంతో బాలిక అదృశ్యానికి కారణం అదే గ్రామానికి చెందిన యువకుడు అంటూ బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సోమేశ్వరరావు తెలిపారు.

ప్రారంభానికి సిద్ధం అవుతున్న

'కర్లలింగయ్య కళాభవన్'

23న పెనుగంచిప్రోలులో ప్రారంభంకానున్న సీపీఐ కార్యాలయం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచి ప్రోలులోని తూర్పు బజారులో నిర్మించిన కామ్రేడ్ కర్ల. లింగయ్య కళాభవన్ (సీపీఐ మండల కార్యాలయం)ను ఈ నెల 23వ తేదీన ఉదయం 10 గంటలకు (భాగసింగ్ వర్ధంతి సందర్భంగా) సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె. రామకృష్ణ ప్రారంభించనున్నారని సీపీఐ సీనియర్ నాయకులు వలంకొండ బ్రాహ్మం, మాజీ ఎంపీపీ పొన్నం నరసింహారావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్లలింగయ్య కళా భవన్‌కు ఆర్థికంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా విప్లవాది వందనాలు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యమాన్ని జయప్రదం చేయాలని పార్టీ కార్యకర్తలకు, వామపక్షవాదులకు, ప్రజల కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లాల శివాజీ (సిద్దాంతి), జక్కులూరి వెంకటేశ్వర్లు, వేల్పుల కాంతయ్య, నలగర్ల కృష్ణ, పెద్ద లింగయ్య, కటారపు కన్నయ్య, గుజర్లపూడి రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రేమికుల జంట

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ మండలం పల్లగిరి బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రేమికుల జంట తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన సినీ ఫక్కీలో జరిగినట్టు ఉంది. అతివేగాన్ని అదుపు చేయలేక బైక్ డివైడర్ను ఢీకొని సినిమా స్టైల్‌లో గాల్లోకి ఎగురుతూ మునేటిలో పడిన ఘటన మంగళవారం జరిగింది. ఈ ఘటనలో బైక్ పై ప్రయాణం చేసే వారు త్వరలో వివాహం చేసుకునే ప్రేమ జంట. వారికి తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న పోలీసులు సకాలంలో స్పందించి అతి కష్టంపై వారిని భుజాన వేసుకొని నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నందిగామ మయూరి చెందిన దేవి శ్రీ, కేతవీరునిపాడు గ్రామానికి చెందిన తిరుపతిరావులు ప్రేమించుకున్నారు. త్వరలో వివాహం చేసుకుంటున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు నందిగామ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర- కంచికచర్ల: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం కీసర బ్రిడ్జి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడిన వ్యక్తి విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు. జగ్గయ్యపేట మండలం బోధవాడ గ్రామానికి చెందిన కలిసా సంతోష్ కుమార్ (40) సోమవారం బ్రిడ్జి సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో జాతీయ రహదారిపై ఉన్న విగ్రహాన్ని ఢీ కొట్టింది. ఈ క్రమంలో తీవ్రంగా గాయపడిన సంతోష్ కుమార్ చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స పొందుతూ సంతోష్ కుమార్ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
వ్యవసాయ శాఖ

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ కమీషనర్ కార్యాలయము, గుంటూరు వారు 12"x16"x5" సైజు కలిగి కనీసం 7 ప్రత్యేక అరలతో కూడిన లెదరు ల్యాప్ టాప్ బ్యాగులు 300 సంఖ్య కొనుగోలు చేయుటకు నిర్ణయించారు. ఆసక్తి కలిగిన వ్యక్తులు, ఏజెన్సీలు చుట్టుగుంట లోని వ్యవసాయ కమీషనర్ కార్యాలయములోని సహాయ వ్యవసాయ సంచాలకులు (మీడియా విభాగము) నందు సంప్రదించి ఒక బ్యాగు నమూనాతో పాటు సీల్డు కవరులో ధరలు పేర్కొంటు **తేది.16-03-2023**న సా॥ 5 గం॥ లలోపు దరఖాస్తులను సమర్పించవలసినదిగా కోరుచున్నాము.

సం/- వ్యవసాయ కమీషనర్, వ్యవసాయ శాఖ

గ్రామ పంచాయతీ కార్యాలయం - చంద్రుపట్ల

ఆర్.ఓ.సి.నెం.1/2023 టెండరు నోటీసు తేదీ : 14-03-2023

ఎన్టీఆర్‌జిల్లా, విస్సన్నపేట మండలం, చంద్రుపట్ల గ్రామపంచాయతీ నందు **2023-2024** సంవత్సరమునకు అనగా **ది.01-04-2023 నుండి 31-03-2024**వ తేదీ వరకు ఈ దిగువ షెడ్యూల్‌లో చూపిన ప్రకారం కాంట్రాక్టు ఏజన్సీ పద్ధతిపై పనిచేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు **ది.23-03-2023**వ తేదీ గురువారం ఉదయం **10.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.00 గం.ల వరకు** గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే సీల్డు టెండర్లు స్వీకరించబడును. **అదేరోజు 12.30 గం.లకు** అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. టెండర్లలో పాల్గొనదలచినవారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి పాల్గొనవచ్చును. ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలా చేయవలెను. టెండరు షెడ్యూలు మరియు మిగిలిన వివరములు పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును. టెండర్లు రద్దు పరుచుటకు లేదా అనుమతించుటకు పంచాయతీకి అధికారం కలదు.

వ.నెం.	పని పేరు	కావలసినవారి సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుద్ధ్యం పనులు	01	ది.01.04.2023నుండి ది.31.03.2024 వరకు (ఒక సంవత్సర కాలము)	రూ.500/-
2.	మంచినీటి సరఫరా పనులు	01	-డిటో-	రూ.500/-
3.	వీధి దీపముల రిపేర్లు	01	-డిటో-	రూ.500/-

కార్యదర్శి వారి నోట్ : 1. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించి పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను., 2. ఈ గ్రామ పంచాయతీ నగదు నిల్వలను బట్టి పైకము చెల్లించబడును. ఆలస్యమునకు ఎటువంటి ముదరా ఇవ్వబడదు.3. గతంలో ఈ పంచాయతీలో పనిచేసినవారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును.4. టెండరు తిరస్కరించుటకుగాని, ఆమోదించుటకు గాని పంచాయతీకి అధికారం కలదు. 5. సంబంధిత అధికారుల నుంచి అనుమతి పొందిన తదుపరి పేమెంటు చేయబడును. 6. ఐటెమ్ నెం.1 నుండి 3 వరకు సింగల్ టెండర్లు ఆమోదించబడవు. 7. బడ్జెట్‌కు లోబడి వ్యక్తులకు రేటు నిర్ణయించబడును.

బి. బాలకొండయ్య, సర్పంచ్, చంద్రుపట్ల
భూక్యా మురళి, కార్యదర్శి, చంద్రుపట్ల

గ్రామ పంచాయతీ కార్యాలయం-లంబాడితండా

ఆర్.ఓ.సి.నెం.1/2023 టెండరు నోటీసు తేదీ : 14-03-2023

ఎన్టీఆర్‌జిల్లా, విస్సన్నపేట మండలం, లంబాడీతండా గ్రామపంచాయతీ నందు **2023-2024** సంవత్సరమునకు అనగా **ది.01-04-2023 నుండి 31-03-2024**వ తేదీ వరకు ఈ దిగువ షెడ్యూల్‌లో చూపిన ప్రకారం కాంట్రాక్టు ఏజన్సీ పద్ధతిపై పనిచేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు **ది.23-03-2023**వ తేదీ గురువారం ఉదయం **10.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.00 గం.ల వరకు** గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే సీల్డు టెండర్లు స్వీకరించబడును. **అదేరోజు 12.30 గం.లకు** అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. టెండర్లలో పాల్గొనదలచినవారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి పాల్గొనవచ్చును. ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలా చేయవలెను. టెండరు షెడ్యూలు మరియు మిగిలిన వివరములు పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును. టెండర్లు రద్దు పరుచుటకు లేదా అనుమతించుటకు పంచాయతీకి అధికారం కలదు.

వ.నెం.	పని పేరు	కావలసినవారి సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుద్ధ్యం పనులు	01	ది.01.04.2023నుండి ది.31.03.2024 వరకు (ఒక సంవత్సర కాలము)	రూ.500/-
2.	మంచినీటి సరఫరా పనులు	01	-డిటో-	రూ.500/-
3.	వీధి దీపముల రిపేర్లు	01	-డిటో-	రూ.500/-

